13665

శ్రీరస్తు

మహారథ శతకము

పబ్లిషర్సు

మారుతీరాం అండుకో

బుక్కుసెల్లర్సు

తెనాలి

[illegible]

ప్రకటన

కృష్ణరాయబారము

4, 5 ఫారముల బాలురకు మిక్కిలి సులభశైలిలో వ్రాయబడినది. పటములు చిత్రములు కూడ గలవు. వెల. 0-8-0

భక్తకథామంజరి

పిల్లవాయకములుగ ప్రసిద్ధి చెందిన హిందూపురాణములలోని భక్తుల కథలు. హృదయమధుర శైలి. 4, 5 తరగతుల బాలురకు మిక్కిలి యుపయుక్తము. ప్రతివిద్యార్థి తెలుసుకొనదగిన విషయములు అనేకములు గలవు.

వెల. 0-8-0

హిందూదేశచరిత్ర

4, 5 తరగతులకు. వెల. 0-4-0

యుద్ధవీరుల ప్రకారము ప్రస్తుతము వారేర్పరచిన పద్ధతి ననుసరించి వ్రాయబడినది. అనేక పటములు గలవు. చరిత్రాంశము లన్నియు కథలుగా వ్రాయబడినవి.

గ్రంథకర్త: యస్. సోమయాజులుగారు, B.A., L.T.

ఆంధ్రవీరహారి

వెల. 1-0-0

4, 5 ఫారముల బాలురకు మిక్కిలి ఉపయుక్తము. 190 పేజీలు కలిగి యున్నది. ఆంధ్రులలోని వీరుల చరిత్రములు కథలుగా వ్రాయబడినవి. ప్రతివారును చదువదగిన గ్రంథము.

కావలసినవారు:—

మారుతి కంపెనీ, బెజవాడ

శ్రీరాములు.

శుభమస్తు

కుమారశతకము

కం॥ శ్రీమన్మంగళగిరిపై
నీమంబున నిల్చి భక్త • నిచయము సతతమున్
శ్రీమహిత లీలఁ బ్రోచెడు
సామజరక్షణుఁడు నిన్నుఁ • సాఁకుఁ గుమారా॥ 1

కం॥ సరసిజగర్భాదులచే
వరములగొని రామపాద • పద్మంబుల సు
స్థిరభక్తిన్ నెరనమ్మిన
హరిభక్తుని హనుమఁదలఁతు • నాత్మఁ గుమారా॥ 2

కం॥ ఏకవి నాల్కనటించెన్
బ్రాకటగతి వాణి మృదుల • పదనూపుర సో
ద్రేకఝుళంఝుళ నాదము
ఆకవి వాల్మీకినెంతు • ననుగుఁ గుమారా॥ 3

కం॥ విద్దెను నేర్చిన పండితు
లిద్దికడన్ దేలికనుచు • నెంచుట తగదీ
పద్దెంబులు బాలుర కను
బుద్ధిని రచియించుచుంటిఁ • బూని కుమారా॥ 4

కం॥ తలిదండ్రులకున్ గురునకు
నిలనెప్పుడు వందనంబు • లిడి ఏకార్యం
బుల వారినడిగి సతతము
సలుపుము చేకూరునీకు • జయము కుమారా॥ 5

కం॥ మేలుకఁగాంచిన తోడనె
కేలుగవన్ ఫాలమందు • గీలించిహరిన్
శ్రీలలనాపతి గొల్వుము
మేలు గలుగఁజేయునీకు • మిగులఁ గుమారా॥ 6

కం॥ ప్రొద్దది పొడువకపూర్వమె
నిద్దుర మేల్కాంచి కాల • నియమితపు బనుల్
శ్రద్ధన్ దీరిచికొని గురు
నొద్దను అ ఆ ల జదువు • నుర్వి కుమారా॥ 7

కం॥ తెలవారకమును మేల్కొని
పలుదోమియు మాయనట్టి • వస్త్రంబులతోఁ
బలకయుపొత్తంబులు మఱి
బలపముఁగొని వేగఁజనుము • బడికి కుమారా॥ 8

కం॥ తెలవారకమును నిద్దుర
దెలిసియు కార్యంబు బనుల • దీరిచి మొదలన్
చలువన్ జేసినవస్త్ర
మ్ముల దాలిచి బడికిపొమ్ము • ముద్దు కుమారా॥ 9

కం॥ వేళకుమున్నె చదువుల
శాలకుజని తోడిబాల • సముదాయముతో
మేలుగ బల్లన్ గూర్చొని
పోలగ పాఠముల జదువు • ముద్దు కుమారా॥ 10

కం॥ ముందుగ బడికిఁ బోయిన
నందరి యర్భకులకన్న • నధికగనీశుఁ
బొందుగ సిరియో చక్కని
ముందర లభియించు జుమ్మ • మొగినికుమారా॥ 11

కం॥ ఓబాలక బడిలోనికి
వేఁబోవకయున్న తోడి • పిల్లలు నినునా
నాబాధల నిడి బడికిఁ
వేబట్టుకపోదురయ్య • వెడగు కుమారా॥ 12

కం॥ చదువే తెలివిని నిచ్చును
చదువే సత్కీర్తితెచ్చు • సద్భాగ్యములున్
చదివినవచ్చుఁ; మనుజుడు
చదువక యుండినను పశువు • సాటికుమారా॥ 13

కం॥ చదువగ బొమ్మని చెప్పిన
నెదమిగులన్ దిగులుచెంది • గృహమునయందున్
గదులన్ గుడిసెలదూరకు
మది నగుబాట్లకును మూల • మయ్య కుమారా॥ 14

కం॥ బెల్లము పప్పులుతెమ్మని
తల్లడిలన్ జేయబోకు • తల్లిన్ దండ్రిన్;
తల్లిన్ దండ్రియుబెట్టిన
దల్లన గొని తృప్తిగాంచు • మయ్య కుమారా 15

కం॥ అదితెమ్మని ఇదితెమ్మని
చదువన్ బొమ్మనిన యంత • జననిన్ మిగులన్
వ్యధపెట్టకు మెదిపెట్టిన
నదిగొని సంతోషపడగ • దయ్య కుమారా॥ 16

కం॥ కల్లరిమాటల నాడకు
పిల్లలతోఁ గూడి వేగ • వీధుల వెంటన్
గొల్లతనంబును జూపకు
మెల్లప్పుడు బుద్ధిగలిగి • యెసగు కుమారా॥ 17

కం॥ పరులు భుజించి త్యజించిన
దరయఁగ నెంతటిపదార్థ • మయినన్ సరియే
కరమునముట్టకు రోగము
లరుదెంచును లాతిదిన్న • దాన కుమారా॥ 18

కం॥ అన్నలతోఁ దమ్ములతోఁ
నెన్నఁడు పోట్లాడఁబోకు • మెప్పుడునిన్నున్
గన్నమ్మయు కన్నయ్యయు
తన్నుదు రల్లరి యొనర్చెదవని కుమారా॥ 19

కం॥ కంచంబున వేగడుగకు
మించితినకు రుచిగనున్న • మిగులన్ దిన్నన్
గొంచెపు రోగములబ్బును
యెంచి యెపుడు మితముగా భు • జించు కుమారా॥ 20

కం॥ ఏయన్న మిడిన దినుమీ
ఆయన్నమె దుమ్మటంచు • నడుగకు తుదకిం
కేయన్న మిడక తా కొర
డాయన్నమె పెట్టు పంతు • లయ్యు కుమారా 21

కం॥ నీళ్ళన్నమైన సరియే
చల్లన్నమైనసరియె • సణగక వేగన్
జల్లగ భుజించి బడికిన్
మెల్లగజని చదువుకొనుట • మేలుకుమారా 22

క౦॥ పంతమ్మున లేనిది తెం
డెంతోయని తల్లి దండ్రి • నేడ్పింపకుమీ
గంతులువెట్టిన లాభము
పంతులు గనజేయునయ్య • పైనికుమారా 23

క౦॥ చూచినవస్తువు నెల్లన్
నాచేతికి నిండటంచు • నాన్నన్ తల్లిన్
వే చీదర గనజేయకు
ఛీ ఛీ యనియెదరు పరులు • సిగ్గుకుమారా 24

క౦॥ పసిడివి సొమ్ములు నిస్త్రీ
వసనమ్ములు పెరుగు నెయ్యి • ఫలములునున్ బా
లొసగుండని తలిదండ్రుల
విసిగింపకు లేనివెట్లు • వెలయు కుమారా 25

క౦॥ పలకను పగులగనీయకు
బలపము విరుగంగ నీకు • బట్టలుమాయన్
జలుపకుము పాఠపుస్తక
ముల జింపకు నలుగనీకు • ముద్దుకుమారా 26

క౦॥ తలదువ్వుకొనియునుష్ణపు
జలకంబుల స్నానమాడి • సరగున నిస్త్రీ
వలువలమైదాల్చి చదు
వుల శాలకు జనఁగదయ్య • ముద్దుకుమారా 27

క౦॥ తల్లిన్ దండ్రియు బడికిన్
బిల్లలతోఁ బంపఁబోక • వీథి వీథిన్
గల్లరి బాలురఁగూడుక
యల్లరిఁ గావింపదగున • టయ్యకుమారా 28

కంll తెగఁదిని తిరిగిన నీదగు
పొగరుంగని జనులు దున్న • పోతందురుగా
తగఁజదివి పండితాగ్రణి
వగుదేనియు భళి భళీ య • టంద్రు కుమారా 29

కంll చెట్టులు పుట్టలు మిట్టలు
గుట్టలు నెక్కకుము పడిన • గుంటెరింవినగుటన్
దిట్టతనంబున ప్రజనీ
చెట్టతనము చెప్పికొంద్రు • చేరికుమారా 30

కంll ఆవులలోనికి దూరకు
బావులకడకరుగబోకు • బాట నెగురుచుఁ
బోవకు ఘోరాటవులకు
బోవకు మోసంబుగలుగు • బోరెనికుమారా 31

కంll బొమ్మలయాటలకుం దన
పమ్మగువల యాటలకును • బొం దొమ్మరులున్
నెమ్మిని నాడెడియాటల
కెమ్మెయి బోవుటయు వలవ • దిలనుకుమారా 32

కంll వీధినిఁజూచినవస్తువు
దేదెమ్మని తల్లి నడిగి • తేకుండినచో
బాదలుపెట్టుటవలవదు
మోదింపరు చూచువారు • మొగిని కుమారా 33

కంll ఎండల దిరుగకు కానల
గొండల నుగ్రాగ్ని వొడము • ఘోరముగాఁగ
మెండుగ వానఁ దడియకు
దండిగజ్వర మబ్బుచుండు • ధరఁశికుమారా 34

కం॥ తోఁడికుమారుల గూడుక
యాడుకొనియు దిట్టులాడ • కవ్వాలపెద్దల్
గూడఁగ బోట్లాడుట యొక
గూడదు గావున నెఱుంగు • కూర్మికుమారా 35

కం॥ చినుకులు పడుచో వీధుల
జనకుము, దడిసినఘటిల్లు • జలుబు; పదము జా
రినఁ బడెదవు పైయుడుపులు
చినుగు;బురద యంటి చెడును • చిన్నికుమారా 36

కం॥ పండుగ దినములువచ్చిన
మెండుగదిని కూరుచుండు • మీ గృహమున నీ
తండ్రిన్ దల్లిన్ గూడుక;
ఫుండా కోరులను గూడ • బోకు కుమారా 37

కం॥ పెద్దలురమ్మని పిలచిన
నొద్దికతో వారికడకు • నొగిజని వారల్
బుద్ధులు చెప్పిన చెవినిడి
శ్రద్ధనుగావింపుమట్టి • సరణికుమారా 38

కం॥ విద్యయనఁగ వ్రాల్ చేయుట
విద్యయె? యది గొల్లవాని • విద్యయెకానీ;
పద్యార్థము చెప్పుటయే
విద్యయగున్; దక్కు విద్య • వెఱ్ఱి కుమారా 39

కం॥ ధనమేల విద్యయున్నన్
ధనమబ్బున్ విద్యయున్న • దస్కరియింపన్
గనుబడు ధనమది; విద్యా
ధనమది దొంగలకు దొరక • దయ్యా కుమారా 40

కం॥ చదివిన దేమో యయ్యది
యెడ మరువక చదువ దగిన • దేదో దానిన్
పదిపదిగ జదువుకొనుమా
చదువట్టుల లభ్యమగుట • సరణి కుమారా 41

కం॥ ఎక్కములనున్ వెరసులు
మిక్కిలిగా నేర్చుకున్న • మేదినిమీఁదన్
లెక్కలు రావటు గావున
చొక్కంపుఁ శ్రద్ధ నేర్చ • జూడు కుమారా 42

కం॥ చక్కఁగ చదువక యుండినఁ
జిక్కగు వ్రాఁతలను జూపి • క్షితిజనములు నీ
ఫక్కిని నెఱిఁగి నినున్ బ్రజ
టక్కరి విద్యావిహీనుఁడ వను కుమారా 43

కం॥ ధనమది దానం బిచ్చిన
ధనకోశము దరిగిపోవు; • తరుగదు విద్యా
ధన మెంతె రకున్ దానము
బొనరించిన నించుకయిన • ముద్దుకుమారా 44

కం॥ పరబాలుర వ్రాతలు గని
పొరబాటున నైన వ్రాయ • బోవకు మట్టుల్
స్థిరమది యెు దుదకునుఁ నీ
సరణియగున్ దొంగబుద్ధి • చనదు కుమారా 45

కం॥ గురువులు చెప్పిన నీతులు
మరువంగా బోకు మెపుడు • మానసమునఁ ద
ద్వరనీతులు పదిలంబున
సిరవరఘము మేలుగలుగు • చిన్నికుమారా 46

కం॥ నీ పెన్సలుతో రూళ్ళక్
కాపీబుక్కున లిఖించి • కదుదస్తూరిన్
లోపము రానీకుండగ
నేపొద్దు లిఖించుమయ్య • ఇలను కుమారా 47

కం॥ చదివెడు వేళల్ పెరవను
లందలపంగబోక మదిని • లవమంతయినన్
బెదరగ నీయక పాఠము
జదువుమి యట్లయిన నబ్బుc • జదువు కుమారా 48

కం॥ చదువులబడి చదివెడిచో
నదియిదియని మాటలాడ • కర్భకతతితో
మది యితర ధ్యానంబున
గుదిరిన జదువెట్లులబ్బుc • గూర్మికుమారా 49

కం॥ నీటుగ గద్యము పద్యము
ధాటిని పఠియింప వలయు • తడయక యెవరే
మాటడుగ నుడివినన్ నీ
పాటి ఎవండంద్రు జనులు • వసుధ కుమారా 50

కం॥ బలపంబులు పొత్తంబులు
పలకయు మరువంగ వలదు • బడిలో నెప్పుడున్
పలువలు చూచిన వేదొం
గిలి పోవుదురయ్య వాని • క్షితిని కుమారా 51

కం॥ గురులుండనిచో బడి న
ల్లరిగా చరియింపబోకు • లవమంతయినన్
దరినుండి చూచి రేసియు
గురువులు దండింతురయ్య • కుర్ర కుమారా 52

కం॥ పంతులు కొట్టెనటంచున్
స్వాంతమ్మున జడిసి ఇంట • సరగున దాగన్
గొంతయిన లాభముండదు
పంతులరుగుదెంచి నిన్ను • బాదు కుమారా 53

కం॥ ఒక్కటికో రెంటికోయని
టక్కరి మాటలను బలికి • టగటాంకులతో
మిక్కిలి యాడకు పంతులు
గ్రక్కున నిజమెఱిగి ఈసు • కాంచు కుమారా 54

కం॥ బడిలోన జదువు వేళన్
వడివీథినివింత ఏది • వచ్చిన యయినన్
బడిచనకుము పంతులు నీ
గడుసరితనమెంచి ఈర్ష్య • గనును కుమారా 55

కం॥ విరబోసికొనకు కురులన్
మురికి వసనములను నెందు • మొగి దేహమునన్
ధరియింపకు దయ్యమ వని
పరిహాసము చేయువారు • పరులు కుమారా 56

కం॥ దీపము నెదుటను గూర్చొని
యోపికపఠియించు కొనుమి • యొగి బాఠములన్
మాపుల నిట్లొనరించిన
లోపము రాదయ్య విద్య • లోను కుమారా 57

కం॥ ఆటల పాటల మాటల
గోటుల గడుపంగ బోవ • కుము దినమును నె
ప్పాటన్ జదువు కొనుటకె
పాటుపడుము శుభము నీకు • వచ్చు కుమారా 58

కం॥ ఏకార్యమునకు బంపిన
నాకార్యము సేయఁబోక • నాటలనాడన్
బోకుము చెడు పిల్లఁడవని
ఛీకొట్టెదరయ్య నిన్ను • చిన్నికుమారా 59

కం॥ బడివిడిచి పెట్టినంతట
బడిబాలుర తోడఁగూడి • బాటనెగురుచున్
వడివడి చనకుము నిన్నున్
జెడుపిల్లఁడ వండ్రు జనులు • చేరి కుమారా. 60

కం॥ ఆటలతో పాటలతో
పూటనొకటియయిన గడుప • బోకుము వత్సా
గాటంబుగ గొట్టెద
రెప్పాటను తలిదండ్రి కంట • బడిన కుమారా. 61

కం॥ ఉడుకనికూరలు గూడున్
గుడువకు రోగములునీకు • గొబ్బున వచ్చున్
గడుపున్ నొచ్చునుగావున
గుడువు ముదుకుపైని కూడు • కుర్ర కుమారా. 62

కం॥ పచ్చివి కుళ్ళినవిన్ మఱి
పుచ్చినవిన్ బుచ్చుకొనక • పోవకుమెంతే
హెచ్చుగ రుచిగానుండిన
వచ్చును రోగములు నీకు • వలదు కుమారా. 63

కం॥ ఒకరిగృహంబున బోనము
నకుబోయిన, నదియునిదియు • నాకిండనుచున్
తెకతెకలు పెట్టగా బో
వకుతల్లికి దండ్రి; కాదు • బాడి కుమారా. 64

కం॥ చలికాలమ్ముల యందున్
మొలకున్ బంచయును నంగ • మొగిదేహమునన్
దలపయిగండువ దాల్పక
మెలగకుమీ జలుబుచేయు • మీద కుమారా. 65

కం॥ చలికాగెద ననుచున్ మం
టలజేరన్ బోకుమీయొ • డలిపై వస్త్ర
మ్ములకంటినచో నార్ప
తలమవునె ఎవ్వరికినైన • ధరణికుమారా. 66

కం॥ వడగండ్ల గుడువబోకుము
జడివానన్ దిరుగ నసలు • చనకుము జలుబున్
కడుజేయును నీయొడలికి
వడిచలిజ్వరమెప్పుడు నీకు • వచ్చు కుమారా, 67

కం॥ ఉరుముల మెరుములవర్షము
గురిసెడిచో నిలువబోకు • గుట్టలగుడిగో
పురములచెట్టుల పిడుగులు
వరలును నెత్తయినచోట్ల • పైని కుమారా- 68

కం॥ చనదని పెద్దలుపలికిన
పని సేయగవలదు సుమ్మి • పామరుడవటం
చును నిందలగావిం
ఘనబుద్ధిన్ గలిగియుండు • గదర కుమారా. 69

కం॥ అయ్యయు నమ్మయు వలదన
జయ్యన నయ్యాలలూగ • జనకుము కాలో
చెయ్యో విరిగినవవిటివి
యయ్యోదవయ్యా ఎరుంగు • మద్ది కుమారా. 70

కం॥ కొడవలితో గొడ్డలితో
పిడికత్తితొ మరియుకత్తి • పీటలతోఁదగ్
వడిపండులగోయంగా
దొడగకుమీ తెగి నబాధ • దొడరుకుమారా 71

కం॥ పొరుగుంబిల్లలు బెల్లము
పరమాన్నము మరి మిఠాయి • పాలుపెరుగు చ
క్కెరయున్ దినుచోఁజేతిని
పరువడి చాపకుము; కాదు • పాడికుమారా. 72

కం॥ పిల్లలఁజేరఁగఁజీరయు
గిల్లి పగంబెట్టు కొనకు • గీపెట్టుచు వా
రల్లన దల్లికినుడివిన
నల్లన దూషించుజుమ్మి • యామె కుమారా. 73

కం॥ రోగులజ్వరితుల బిచ్చపు
జోగుల వృక్కిడుల బేల • జోగుల మఱియున్
మూగబికారుల నత్యను
రాగమ్మున గరుణఁజూడ • రా సుకుమారా. 74

కం॥ గ్రుడ్డితనము గలవారల
మడ్డిజనుల మాదిగలను • మాలల చెవిటిన్
దుడ్డుగకాల్గలవారల
ఎడ్డితనముగా హసింప • కీవు కుమారా. 75

కం॥ పరునాలి నోసి యనకుము
పరునోరియనుచు పిలువ • వలపదు పరులన్
పరువుగచూచిన నిన్నున్
పరువుగ జూచెదరువారు • వసుధకుమారా. 76

కం॥ వేడయొపెంటయొ త్రొక్కిన
తోడనె కాల్గడుగునీటి • తో నురకున్నన్
తోడికుమారులు ట్రిల్లా
లాడి నిన్నుఁ బరిహాసింతు • రయ్యకుమారా. 77

కం॥ బల్లెలజేరకు బోడుచున్
గుల్లంబులవెనుక కేగ • కుమి, వనితన్నన్
గొల్లలనారికు కుమ్మర్
వెల్లితనమువానిపైని • వేడ్క కుమారా. 78

కం॥ వారువములపై నెక్కియు
స్వారిని సలుపకుము కాలు • జారిన జేలా
వారువముల యజమానులు
చేరి నిన్నుఁ మోదువారు • చిన్నికుమారా. 79

కం॥ కాలను చెప్పులు లేకయు
కేలను దిరుగంగవలదు • వృశ్చికవితతుల్
కేలన్ కేగున్ పగళుల
గాలికి ముల్లుగ్రుచ్చుకొనును • కన్నకుమారా 80

కం॥ తిట్లాడెడి చోటులకున్
పోట్లాడెడి చోటులకున్ • బోవకుముచటను
కొట్లాడు వేళమన కగ
చాట్లు గలుగు మధ్యనిలువ • సరగకుమారా 81

కం॥ సిగరెట్టులు బీడీలును
పొగచుట్టలు బీల్వబోకు • పొగచే రొమ్మున్
తెగ కృశియించున్ బొగచే
మిగులగ మోవియును నలుపు • మీరు కుమారా 82

కం॥ జలమార్గములఁ దిరిగిన
జలములు ప్రవహించుచోట్ల • చరణమిడకు మీ
తలనొప్పియు జ్వరబాధయు
పలురోగము లబ్బు నీకు • పైనికుమారా 83

కం॥ కొట్టిన తిట్టిన మొట్టిన
పట్టి నిర్జఁ మిగుల బాధ • బరచినయయినన్
గట్టిగ సత్యమువదలకు
వట్టియబద్ధములు పలుక • వలదు కుమారా 84

కం॥ నవ్వులాటకయిన గానీ
తనబంధులతోడగాని • తప్పుడుమాటల్
మివ్వులన్ బలికిన మోసం
బవ్వనిది యెదలోనమరువ • కయ్య కుమారా 85

కం॥ ఏతప్పు సలుపబోవకు
మేతఁ నొకవేళసలిపె • దేనిన్ దానిఁ
ఏతరుణంబున దాచక
నీతప్పున్ జెప్పుకొనుట • నీతికుమారా 86

కం॥ తెలియనిది తెలియుననుచుఁ
తెలిసినదిన్ తెలియదంచు • ధీరుల ముందఁ
పలుకకురా ఎందును గ
ల్లలు దాగవు దాచుకొన్న • లవముకుమారా 87

కం॥ బాగుగఁజదివిన నీ కు
ద్యోగము ఘటిల్లు ద్రవ్య • మొగి సమకూరుఁ
భోగము లందగవచ్చున్
ద్యాగివగుచు మెలగవచ్చు • ధరణికుమారా 88

క॥ వీటన్ లాతులదొడ్లన్
దోటలగల పండ్లుజూచి • దొంగతనమునన్
బోటరివై కోయకుము
మ్మాటికి నినుగొట్టు తోట • మాలి కుమారా 89

క॥ తిట్లాటకు పోవలవదు
పోట్లాడన్ వలదుసుమ్ము • పొరబాటుననున్
చీట్లాట నేర్వబోకుము
కొట్లాటలు చనవు; చదువు • కొనుము కుమారా 90

క॥ రేలను సెజ్జన్ జేరిన
వేళన్ కేల్గవను మోడ్చి • విధి హితముగన్
శ్రీలలనాపతి గొలు మ
వ్వేళన్ నీసలుపు నఘము • వీడ కుమారా 91

క॥ దైవభజనమున్ సలిపెడు
తావలముల కేగి చెడ్డ • తంత్రంబులకున్
బోవక దేవుని భజనము
గావింపుము నేర్చినంత • కన్న కుమారా 92

క॥ దిట్టముగ జదివిసర్టిఫి
కెట్టును నీవందకున్న • కేర్లెస్సవటం
చెట్టును నిందింతురునిన్
పుట్టము బోనమును దొరక • బోదుకుమారా 93

క॥ పొడిబీల్చకు మీనాసిక
వడిచెడెడున్ మరకలగును • పై వస్త్రములున్
చెడిపోవును గుత్తుకయును
గడు సిరమున కెక్కునయ్య • గన్న కుమారా 94

కం॥ బడినొక బలవంబయినన్
గుడిదులసియున్నైన దోట • గూగయున్నైనన్
వడిపోరుగింటన్ బుల్లయు
గడగకుమీ దొంగిలింప • గన్నకుమారా 95

కం॥ నిమ్మలకడ దబ్బలకడ
కమ్మని దానిమ్మచెట్ల • కడజామల చెం
తమ్మామిడుల కడన్ నిలు
తుమ్మలకడ కేగవలదు • తొడరికుమారా 96

కం॥ శ్రీద్ధాభక్తులతోడన్
వృద్ధులకడ మెలగుచుండు • మీయట్లయినన్
బుద్ధిమదగ్రేసవనుచున్
పెద్దలు దీవింత్రునిన్ను • పిన్నకుమారా 97

కం॥ తలనంటించుకొనుముగా
నెలకొకమారయిన నూనె • నీకున్ రేలన్
కలలు ఘటిల్లవు తెలివియు
గలుగును నిద్దురయు మిగుల • గలుగు కుమారా 98

కం॥ బలిగుడు కుంచములనుచున్
బలిపంక్తులటంచు మఱియు • బంతులటంచున్
లలి బడికేగక యాటల
మెలగకు మాటలను గావు • మేటి కుమారా 99

కం॥ కలియున్నగాని తుదకం
బలియున్నంగాని యదియె • పరమాన్నముగా
దలచి భుజింపుము తృప్తియె
కలుములలో నధికమయిన • కలిమికుమారా 100

కం॥ చుట్టలు కాల్చుచు వీథుల
నట్టనడుమ నిలిచి యుండి • నలుగురు నవ్వన్
దిట్టతనంబున మెలగకు
జెట్టవనుచు జనము లంద్రు • చిన్ని కుమారా 101

కం॥ చిరుతిండి కోసమై త
స్కరియింపకు పరులనగు దు • కాణంబులలో
పరిపరివిధముల నినుద
స్కరుడందురు ప్రజలుచేరి • కన్నకుమారా 102

కం॥ తల్లియు దండ్రియు వలదని
యుల్లన వచియించు కార్య • మదిఏదయినన్
జల్లగ విడువుము; విడువమి
నల్లరి పిల్లడవటందు • రయ్యాకుమారా 103

కం॥ పురగిరి రాజాన్వయస
ద్వరచంద్రసుముత్తనేని • వరుణాభిఖ్య
స్థిరకీర్తి కుమారకుడన్
వరవెంకట చెన్న కేశ • వ కవి కుమారా 104

కం॥ శ్రీమన్ మంగళగిరి వర
ధాముసకు నృసింహునకు • దైవమ్మునకున్
యీామృదుశతకము సుందర
రామాజ్ఞనొసంగినాడ • రమణకుమారా॥ 105

కం॥ ప్రత్యహమును భావంబున
నిత్యస్థిర భక్తితోడ • నీమముతోడన్
సత్యస్వరూపు నీశ్వరు
నిత్యు ననిత్యున్ దలంపు • నీవు కుమారా॥ 106

క॥ శ్రీధవు కారుణ్యంబునఁ
క్రోధనసంవత్స రాది • గోరికమీఱఁగ
యీధాత్రి దీనిజెప్పితి
బోధగ దీనింబఠింపు • బాలికుమారా. 107

క॥ ధరణిఁ శ్రీశునికరుణన్
వరసుందర రామ యాఖ్య • వసుధామరు నా
జ్ఞరచనముజరిపితినినీ
వరశతకము స్థిరముగాఁగ • వలఁలుగుమారా 108

సమాప్తము.

మావద్ద వెలకు దొరకు గ్రంథములు

1	భగవద్గీత. ప్రతిపదటీకాభాష్యవిశేషార్థసహితము	వెల రు 3-0-0
2	భగవద్గీత. ఆంధ్రతాత్పర్యము క్యాలికో చిన్నసైజు	1-4-0
3	భగవద్గీత. చిన్నసైజు రేపరుబయిండు	0-10-0
4	డిటో మూలము చిన్నసైజు	0-6-6
5	ఆంధ్రభారతము. క్యాలికోబయిండు ఆదిసభాపర్వములు	2-4-0
6	అరణ్యపర్వము. క్యాలికోబయిండు	2-4-0
7	విరాటఉద్యోగపర్వము	2-4-0
8	భీష్మద్రోణపర్వములు	2-4-0
9	కర్ణ శల్య సౌప్తిక స్త్రీ పర్వములు	2-4-0
10	శాంతిపర్వము	2-4-0
11	అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణ పర్వములు కలసంపుటం	2-4-0
12	అమరము. త్రికాండము. టీకాతాత్పర్యసహితం ఆంగ్లేయభాషాంతరీకపదములు క్యాలికోగ్లేజు	1-12-0
13	డిటో రఫ్ పేపరు టీకాతాత్పర్యము అమరము త్రికాండలు	1-0-0
14	అమరము మూలము. త్రికాండలు చిన్నసైజు	0-8-0
15	ఆంధ్రభాగవతము. పోతనామాత్యప్రణీతము రెండు సంపుటములు క్యాలికోబయిండు	8-0-0
16	భాగవతము. ఒకేసంపుటము క్యాలికోబయిండు	6-0-0
17	సీతారామాంజనేయము. టీకాతాత్పర్యము. క్యాలికో	3-4-0
18	ఆంధ్రభాగవతము. వచనము 8 సంపుటములు క్యాలికో.	10-0-0
19	ఆంధ్రభారతము. వచనము 3 సంపుటములు క్యాలికో.	12-12-0
20	ఆంధ్రవాల్మీకరామాయణం- వచనము. 3 వాల్యములు	12-12-0
21	భాస్కరరామాయణం గ్లేజు. క్యాలికో వావిళ్ళ.	4-0-0
22	భాస్కరరామాయణం గ్లేజు క్యాలికో యితరులది	8-0-0
23	సుందరకాండము ఆంధ్ర తాత్పర్యము	2-0-0
24	డిటో మూలము బొమ్మలతో సహా క్యాలికో	1-0-0

వలయువారు :

మారుతీరాం అండుకో., బెజవాడ.

మావద్ద అన్ని రకముల పుస్తకములు కలవు

1. ఆంధ్రనామ సంగ్రహము, క్యాలికో బయిండు	...	1-0-0
2. డిటో ... సాదాబయిండు	... ...	0-12-0
3. గణితసంగ్రహము 5 తరగతి బాలురకు 8000 లెక్కలు గలవు ...	...	0-12-0
4. అల్లూరి కోదండరామయ్య లెక్కల పుస్తకము	...	0-6-0
5. దమయంతి అను చిన్న నవల - బాలురకు	...	0-4-0
6. అమరము త్రికాండము. క్యాలికో బయిండు	...	1-12-0
7. డిటో ... సాదాబయిండు	...	1-0-0
8. పంచతంత్రము ...	...	0-8-0
9. హరిశ్చంద్ర పరవస్తు చిన్నయసూరి	...	0-8-0
10. వేమన పద్యములు ...	...	0-6-0
11. హిందీ తెలుగు బాలబోధ	...	0-2-6
12. హిందీ తెలుగు వాచకము ...	...	0-4-0
13. మనుచరిత్ర టీకాతాత్పర్యము	...	2-0-0
14. వసుచరిత్ర టీకా ...	...	4-0-0
15. సీతారామాంజనేయము టీకా	...	2-4-0
16. శృంగార నైషధము టీకా	...	3-0-0
17. రాఘవ పాండవీయము టీకా	...	3-0-0
18. అధ్యాత్మరామాయణం కీర్తనలు	...	0-10-0
19. డిటో క్యాలికో బయిండు	...	1-0-0
20. [illegible] నాటకము [illegible]	...	1-4-0
21. [illegible] నాటకము [illegible]	...	1-0-0
22. [illegible]	...	0-12-0

మావద్ద [illegible] కలవు. [illegible]

[illegible]

[illegible]

మారుతి [illegible] అండ్ కో., బెజవాడ.

కుమార శతకము
SL. No. 7054
13665